Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 29 సెప్టెంబర్ 2024

పేజీలు: 05

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28



టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను శనివారం మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీ భవన్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం, నర్సయ్య, స్వామి, జైల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ కేంద్రాలను తనిఖీ చేసిన తాహసిల్దార్

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28



మండలంలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ కేంద్రాలను తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తనిఖీ చేశారు. శనివారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల పోలింగ్ బూత్ కేంద్రాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామంలోని ప్రతి వార్డులో గల ఓటర్ల సంబంధించిన వివరాలను యొక్క తప్పు ఒప్పులను నమోదు చేసిన ప్రక్రియను మరియు పోలింగ్ బూతులలో వేసే విధానాన్ని ప్రక్రియపై పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ లో పరిధిలో గల ప్రతి ఒక్క ఓటరు వార్డువారిగా తయారు చేసిన విధానంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ రవికుమార్, పోలింగ్ బూత్ స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**సూర్య (నేటి దిన పత్రిక)లో రిపోర్టర్స్ కావలెను.**

**నసరుల్లాబాద్, రామారెడ్డి, తాడ్వాయి, లింగంపేట్, మహమ్మద్ నగర్, పెద్ద కొడపగల్, బిచ్కుంద, జుక్కల్ మండలం, దోమకొండ, మద్నూర్ లలో రిపోర్టర్స్ కావలెను..**

సంప్రదించండి

7207010600, 9849110524

## త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





బిక్కనూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్

ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం మండలంలోని జంగంపల్లి శివారులో ఉన్న కే.జి.బి.వి. పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, స్టోర్ రూంలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సరుకులను పరిశీలించాలని సూచించారు.స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ., మంచిగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్లి ఉన్నత స్థానాలను సంపాదించాలని అన్నారు. డిజిటల్ తరగతులను అభ్యసించాలని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ పొందేవిధంగా మంచి ర్యాంకులు సంపాదించాలని అన్నారు. హాజరు రిజిస్టర్ లో టీచర్లు, మిగతా స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, వంట్ సిబ్బంది ప్రతి రోజూ సంతకాలు చేయాలనీ, స్పెషల్ ఆఫీసర్ రిజిస్టర్ లను పరిశీలించాలని అన్నారు. క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ కోసం ఇప్పటి నుండే ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పరిషత్ సి.ఈ.ఒ.చందర్ నాయక్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గ ప్రసాద్, డిప్యూటీ ఈఈ స్వామి దాస్, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల కోసం తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలించిన పోచారం.





బాన్సువాడ, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28

బాన్సువాడ పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాత్కాలికంగా షెడ్డు నిర్మాణానికి స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్థలాన్ని పరిశీంచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ విజయలక్ష్మి, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ గుప్తా, ఆసుపత్రి సిబ్బంది, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని తొలగించండి.

**భీమ్‌గల్, సెప్టెంబర్28, సూర్య మేజర్ న్యూస్** : మున్సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ ఇంటిని తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, సురేందర్ ఆదేశించారు. శనివారం మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణం అనే వార్తకు స్పందించారు. అక్రమంగా నిర్మాణం చేస్తున్న స్థలాన్ని కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీ స్థలంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ స్థలాలలో ఎవరు నిర్మించిన తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు . ప్రభుత్వ స్థలాల్లో ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దన్నారు. ఎక్కడన్నా ఉన్నచో వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు సీహెచ్ గంగాధర్, బోర్ లింగం, మల్లెల ప్రసాద్, ముత్తన్న తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి. 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్





**నిజామాబాద్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ సూచించారు. జిల్లా కార్యాలయాలయంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఎజెండా అంశాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ., ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు రూ. 20కోట్లు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్లు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతికుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు 'కాంపా' పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని, నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 2592 మందికి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు.

## ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం



రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మోరం తవ్వకాలు..

- యదేచ్ఛగా జేసిబి యాజమానుల ఆగడాలు..
- ఆర్డీవో మన్నే ప్రభాకర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు





**ఎల్లారెడ్డి,సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్** : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ న్ని తూట్లు పొడుస్తో జేసిబి యజమానులు, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని తమ ఇష్ట రాజ్యంగా మొరం ను అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారు ఎల్లారెడ్డి లోని గండిమాసానిపేట్ శివారులో ని పందిరెనే కుచ్చ కు అక్రమంగా మెరం తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు పలుమార్లు అధికారులకు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించు కోకుండా చూసి చూడ నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 478 సర్వేనెంబర్ లో సుమారు 35 ఎకరాలు భూమి ఉన్నది అందులో 5 ఎకరాల భూమి 133 కే వి సబ్ స్టేషన్ కి ఇవ్వగా కొంత భూమిని ఆసెన్డ్ పట్టాలు ఉన్నాయి. కొంత భూమిలో కొన్ని కుల సంఘాలు స్థలం లేనివారు సమాధుల కొరకు స్మశాన వాటికకు వాడుకుంటున్నారు. మరియు సబ్ స్టేషన్ కు వచ్చే కరెంటు(33 కె.వి) పెద్ద లైన్ స్తంభాలు కూలిపోయే అవకాశం ఉన్నందున కొన్ని గ్రామాలకు కరెంటు అంతరాయం కలగకుండా చూడాలని మిగతా పందిరేనే కుచ్చా భూమిని సర్వే చేపట్టి హద్దులు ఎర్పాటు చేయాలని గండి మాసనీ పేట్ వాసులు శనివారం ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నే ప్రభాకర్ కు మరియు ఎమ్మార్వో మహేందర్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. వారు స్పందించి ఈ యొక్క సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అట్యారి బబ్లు, శంకర్, రాములు,సాయిలు,శ్రీనివాస్,రమేష్,కిష్టయ్య,మల్లేష్,బాలయ్య తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 32 పాత కేసులు కాంప్రమైజ్

**మాచరెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28**

మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్నటువంటి 32 పాత కేసులకి సంబంధించిన ఫిర్యాదుదారులు నిందితులు కాంప్రమైజ్ అయినట్లు అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 100 మంది వాహనదారులపై ఉన్నటువంటి కేసులకు సంబంధించిన వాహనదారులు శనివారం రోజు ఫైన్లు కట్టుకోవడం జరిగినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు

**బిక్కనూర్, సెప్టెంబర్ 28. సూర్య మేజర్ న్యూస్**


మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల కోసం " సఫాయి మిత్రా సురక్ష సివిర్" కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాలలో బిపి, షుగర్ వైద్య ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ., ప్రజలందరూ సురక్షితంగా ఉండేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ పనులు నిర్వహించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ తెలిపారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన వైద్య పరీక్షలలో వైద్యాధికారి పూజ , ఆరోగ్య సిబ్బంది హేమలత, శ్యామల, యాదమ్మ, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# హైడ్రా పై వస్తున్నా పుకార్లను నమ్మొద్దు

**బోధన్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

బోధన్ మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్లో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. బోధన్ లో హైడ్రా సర్వే జరిగినట్టు భయబ్రాంతుల పుకార్లను కౌన్సిలర్లు సభదృష్టికి తీసుకురాగా చైర్మన్ తూము పద్మశరత్ రెడ్డి బోధన్ పట్టణంలో ఎలాంటి హైడ్రా సర్వేలు జరగలేదని వివరించారు.



## తెలంగాణ తిరుపతిని దర్శించుకున్న పోచారం.

**బీర్కూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూర్ మండలంలో గల తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు అదేవిధంగా భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి శనివారం రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రైతు నగర్ గ్రామానికి చెందిన రాజనాల శ్రీనివాస్ వెంకటేశ్వరి దంపతులు 15 వేల రూపాయలను విరాళంగా అందజేయడంతో పోచారం వారికి అభినందించారు. ఆయన వెంట బీర్కూర్ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## రూరల్ సీఐ లను సన్మానించిన నాయకులు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28**

ఇటీవల బాధ్యతలను చేపట్టిన బోధన్ రూరల్ సీఐ విజయ్‌కి రెంజల్ మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు లచ్చువార్ నితిన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల, శాలువతో సన్మానం చేపట్టారు. శనివారం బోధన్ సిఐ కార్యాలయంలో బదిలీపై వెళ్లినటువంటి రూరల్ సీఐ నరేష్ కు పూలమాల, శాలువాతో సన్మానం చేపట్టారు. కలిసిన వారిలో నాయకులు కుర్మే సాయిలు, కంఠం గంగారం, గోసం సాయిలు తదితరులు ఉన్నారు.



## రేపు విండో మహాజన సభ

**సదాశివనగర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్** : మండలంలోని పద్మాజివాడి ప్రాథమిక సహకార సంఘం సోమవారం మహాజన సభ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గంగాధర్ తెలిపారు. మహా జన సభ పద్మాజివాడి రైతు వేదిక లో ఉదయం.11-00 గంటల కు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్..

**రాజంపేట, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

రాజంపేట మండల కేంద్రములోనీ పి.ఏ.సి.యస్ లో మహ జనసభ నిర్వహంచబడినది. పి.ఏ.సి.యస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్ మాట్లాడుతూ., రైతులు అందరికీ ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డైరెక్టర్స్ మల్లగారి బాలయ్య, శ్రీరామ్ సురేష్, బాగయ్య, కాసం శ్రీరామ్, పటేల్ సాయిబాబా, చింతల శ్రీను, కట్లకుంట సిద్దిరములు, ప్రభు, సిద్ధయ్య పాల్గొన్నారు.





## నూతన విద్యాశాఖ అధికారికి సన్మానం.

**బోధన్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా సాలూర మండల విద్యాశాఖ అధికారిగా మంజుష ను ప్రజ్ఞ హైస్కూల్ యాజమాన్యం లతరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., మొదటిసారి సాలూర మండల కేంద్రానికి విద్యాశాఖ అధికారిగా నియామకం అవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.



## స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలి సూచన మేరకు స్వచ్ఛత హి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ కామారెడ్డి పరిధిలో గల 32 వార్డులోని పబ్లిక్ టాయిలెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాస్ క్లీనింగ్ డ్రైవ్ లో భాగంగా పబ్లిక్ టాయిలెట్ ను శుభ్రం చేయడం జరిగినది. చుట్టుపక్కల ఉండే ప్రదేశాలను శుభ్రం చేయడం జరిగింది. అలాగే స్వతహాగా పబ్లిక్ టాలెంట్ క్లీన్ చేసి, పబ్లిక్ టాయిలెట్ బయట ఆవరణంలో శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్ అనూష మాధురి ప్రసన్న కుమార్,పాత శివ కృష్ణమూర్తి. చాట్ల రాజేశ్వర్, తయబ సుల్తానా సలీం, వనిత రామ్మోహన్,మనసా సురేష్, సానిటరీ ఎస్సై పర్వేజ్, మోమిన్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సదాశివనగర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో శనివారం భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అద్యక్షుడిగా సంకరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడి గా దుబ్బాక నర్సారెడ్డి, ప్రదాన కార్యదర్శి శేకేల్లి రమేష్, సహాయ కార్యదర్శి ఎడ్ల నర్సింలు, కోశాధికారిగా కుమ్మరి లింగం, కార్యవర్గ సభ్యులు గా కందూరి రాజశేఖర్, చాకలి సంతోష్, గడ్డం మహేష్, దాకోల్ల బాస్కర్, కుమ్మరి రాంచంద్రం, ఎంట్రియాల రవిగౌడ్, సలహా దారులుగా గంపల రాజిరెడ్డి, గడ్డం ఆంజనేయులు, లింబయ్య గారి శ్రీనివాస్రెడ్డి, మర్రి పెద్ద సంగారెడ్డి, ఆస గాలయ్య, బొలిపెల్లి సంజీవరెడ్డి, పయ్యావుల రవి, మండల కమిటీ మెంబర్ లుగా , శేకేల్లి బాల్ రాజు తెనుగు సుధాకర్ లను ఎన్నుకున్నారు.

## మున్సిపల్ లో స్వచ్ఛ హీ సేవా..

**భీమ్‌గల్, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**



భీమ్‌గల్ మున్సిపల్ లో శనివారం స్వచ్ఛ హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పురపాలక కార్యాలయం నందు మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కు రేడియం జాకెట్లు, రెయిన్ కోట్లు, గ్లౌజులు, బూట్లు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కన్నె ప్రేమలత సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించాలని సూచించారు. పనిచేసే ప్రదేశాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గున్నాల బాలభగత్, కౌన్సిలర్లు ధారావత్ లింగయ్య, సీహెచ్ గంగాధర్, నాయకులు డాక్టర్ ముత్తెన్న, అబ్దుల్ రజాక్, మల్లెల ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా, మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణ మేనేజర్. వార్డ్ ఆఫీసర్. కె. నవీన్, ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఓంకార్, జవాన్ రాజయ్య మున్సిపల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కు డాక్టర్ అజయ్ పవర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి ఒకరోజు సంఘీభావ దీక్ష.

**ఎడపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో గల చత్రపతి శివాజీ విగ్రహం పక్కన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర ప్రసాదం లడ్డు ప్రసాదం అపవిత్రంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి మద్దతుగా నాయకులు కందగట్ల రామచందర్ మల్లెపూల శ్రీనివాస్ శనివారం ఒక రోజు దీక్షతో సంఘీభావం తెలిపారు. దీంతోపాటు పవన్ కళ్యాణ్ హిందూ సనాతన ధర్మ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బిజెపి అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాని, లక్ష్మణ్ గౌడ్, చేతన్, నర్సింలు, తదితరులు ఉన్నారు.



# మెరిసిన శశాంక్ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్





కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు కళాభారతి ఆడిటోరియంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కి చెందిన శశాంక్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులను గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గెలుపొందిన వారిలో హ్యాండ్ క్రాఫ్ట్ విభాగంలో అలియా ఇఫ్ఫాత్ మొదటి బహుమతి, అతుఫా తస్నీమ్ రెండవ బహుమతి సాధించగా, వ్యాసరచన పోటీ విభాగంలో హబీబా ఉన్నిసా రెండవ బహుమతి సాధించగా, టెక్స్ టైటిల్ విభాగంలో ఆయేషా సిద్దికా మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ., ప్రతి విద్యార్థి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొంటూ మీలో ఉన్నా ప్రతిభ జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో కనబర్చి ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుపొంది కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.



నాగిరెడ్డిపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా కష్టపడి పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నాట్టు తెలిపారు. శనివారం మండలంలోని ధర్మారెడ్డి, అచ్చాయిపల్లి, మాసానిపల్లి, రాఘవపల్లి, కన్నా రెడ్డి , లింగంపల్లి, బంజార తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ., మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అన్ని చోట్ల విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఇప్పటివరకు మండలంలో 29 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు విజయ వంతంగా నిర్వహించడం పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సోసైటీ అద్యక్షుడు ఆకిడి గంగారెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంచంద్రారెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, సంజీవులు, జీవరత్నం , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# వయోవృద్దుల హక్కులు మరియు పోషణ్ దినంపై అవగాహన వాకతాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ : అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవంను పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాల్ ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు వయోవృద్ధుల హక్కులు మరియు రోజు పోషణ రోజు పై అవగాహన వాకతాన్ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి ఆర్డిఓ రంగనాథ్ రావు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఇట్టి కార్యక్రమంలో డి.డబ్లు.ఒ బావయ్య మాట్లాడుతూ., సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు కొరకు ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా వయోవృద్ధుల సుధీర్ఘ ఆరోగ్యవంతమైన జీవితం కొరకు మంచి ఆహారపు అలవాట్లు, అదేవిదంగా శారీరక వ్యాయమ అల వాట్లు అవసరమని, నడక హృదయ ఆరోగ్యానికి, రక్త పోటును అదుపులో ఉండటానికి, ఒత్తిడి తగ్గించ



డానికి, మెదడు చురుకుదనంకి, మేలు చేస్తుందని తెలియజేయడం జరిగింది. వయోవృద్దులు ప్రతి రోజు తీసుకునే ఆహరంలో సమీకృత తృణదాన్యాలు, పీచు పదార్థాలు, మాంసకృతులు, ఖనిజాలతో కూడిన ఆహరం, తక్కువ కొవ్వును కలిగిన ఆహరం, తీసుకోవడం వలన మధుమొహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల జబ్బులు, జీర్ణశయ సమస్యలు రాకుండా చేస్తాయని తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికీ రాగి జావా, కమల పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజెన్స్ ఫోరం అధ్యక్షుడు పున్నా రాజేశ్వర్,ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్స్ మరియు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి ఎంపిడిఓ గా ట్రైనీ కలెక్టర్

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28

మాక్లూర్ ఇంచార్జి ఎంపిడిఓగా ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ అజ్మీరా నియమితులయ్యారు. సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ఎంపిడిఓ క్రాంతి దీర్ఘకాలిక సెలవులలో వెళ్ళడం జరిగింది.

# స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో గ్రామ పంచాయతీలో అవగాహన సదస్సు.

బీర్కూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 28



స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు గ్రామ పంచాయతీ ఆవ రణలో ఎంపీ ఓ మెహబూబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ., ప్లాస్టిక్ వాడకంతో అనేక వ్యర్థాలు కూరుకుపోయి ప్రాణహానితోపాటు జీవ హాని ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని మానేసి ఇంటి అవసరాలకు మరియు శుభకార్యాలకు కూడా స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు వాడే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగారం, శశికాంత్, దుంపల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 1,497 కేసులు పరిష్కారం.

## జూనియర్ సివిల్ కోర్టు మహిళా న్యాయమూర్తి గొండ్ల హారిక.

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 28, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ కోర్డు లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1,497 కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ కోర్ట్ మహిళా న్యాయమూర్తి గొండ్ల హారిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ., అందులో 101 క్రిమినల్ కేసులు, ఆప్కారి శాఖ కేసులు 23, పి టి కేసులు 1337, సైబర్ నేరాల 16, బ్యాంకు లావాదేవీల కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ఈ కేసుల పరిష్కారం ద్వారా నగదును రికవరీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆప్కారి శాఖ అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్లోని సబ్ ఇన్స్పెక్టర్లు తో పాటు న్యాయవాదులు పద్మ పండరి, గోపాల్ రావు, ప్రకాష్ దేశ్పాండే, నాగం సాయిబాబా, బార్ అధ్యక్షుడు నవీధ్, పాటు కక్షిదారులు పాల్గొన్నారు.

# సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలి

గాంధారి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్



రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని డిసీసీబీ, ఐడీసీఎంస్ డైరెక్టర్, గాంధారి సొసైటీ చైర్మన్ సాయి కుమార్ అన్నారు. శనివారం గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సాయికుమార్ మాట్లాడుతూ సొసైటీ నుండి రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించాలని అన్నారు త్వరలోనే సంఘ పరిధిలోని నేరల్, పేట్ సంగెం గ్రామాలలో గోదాంలను నిర్మిస్తామని అన్నారు. త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. సొసైటీ కి సంబందించిన వార్షిక లావాదేవీలను సొసైటీ సిబ్బంది సాయిలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఉద్దల్ సింగ్, ఏఎంసి చైర్మన్ పరమేశ్వర్, గాంధారి మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బీర్కూర్ లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**బీర్కూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం రోజు సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనికి చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా బీర్కూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయానికి హాజరవుతున్నారా లేదా అని కనుకొన్నారు. అక్కడి నుండి బీర్కూరు జ్యోతిబాపూలే పాఠశాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో జ్యోతిబాపూలే పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల బాత్రూంలలో బ్లీచింగ్ వేయకుండా ఎలా ఉంచుతున్నారని, పిల్లలు ఇబ్బందులు పడుతుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా వంటశాల మరియు తరగతి గదులను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటానాని తెలిపారు.ఆమె వెంట తహసిల్దార్ లతా, మాజీ ఎంపీపీ రఘు, ఎంఈఓ వెంకన్న, ఎంపీ ఓ మెహబూబ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, నాయకులు శశికాంత్ మన్నాన్ తదితరులు ఉన్నారు.

# రేపు అబ్కారి శాఖ నూతన భవనం ప్రారంభం.

**భీమ్‌గల్, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

రేపు భీమ్‌గల్ ప్రోహిబిషన్, అబ్కారి శాఖ నూతన భవన ప్రారంభోత్సవం చేస్తున్నట్టు అబ్కారి శాఖ సీఐ వేణు మాధవ రావు తెలిపారు. ప్రారంభోత్సవం అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ సలహాదారులు షబ్బీర్ అలీ, వ్యవసాయ సలహా దారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జీవన్ రెడ్డి, రాఘోత్తం రెడ్డి, కల్వకుంట్ల కవిత, బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే రేకుల పల్లి భూపతి రెడ్డి హాజరు కానున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని సీఐ కోరారు.

# ఎడపల్లి పీహెచ్సీలో రేబిస్ డే.


**ఎడపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ షాఇస్తా ఫిర్దోస్, ఆయుష్ వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం రేబిస్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ప్రతి ఒక్కరూ కుక్క కాటు పై అవగాహన కలిగి ఉండాలని, కుక్క కాటు వేసినప్పుడు అధైర్య పడకుండా కుక్క కాటు వేసిన గాయాన్ని సబ్బుతో కడిగి 24 గంటలు ఆసుపత్రికి తీసుకువచ్చి టీకా వేయించుకోవాలని తెలిపారు.పెంపుడు కుక్కలు ఉన్నవారు తప్పనిసరిగా కుక్కలకు టీకాలు వేయించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గంగమణి,సూపర్వైజర్ రాజేశ్వర్, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాగేంద్ర బాబు

**భీమ్‌గల్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ గౌడ్ ను బాల్కొండ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిచ్చెన మహేష్, తదితరులు ఉన్నారు.

# బీర్కూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆక్యు ప్రెషర్, మ్యాగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరం ఏర్పాటు.

**బీర్కూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్** : బీర్కూరు మండలంలో లయన్స్ క్లబ్ బీర్కూర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆక్యు ప్రెషర్, మ్యాగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాలయ్య మాట్లాడుతూ., ఈ శిబిరం వారం రోజుల పాటు కొనసాగుతుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, అవారీ గంగారం, మేకల విట్టల్, శశికాంత్, సానేపు గంగారం, కొరుమేరఘు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన.

**రాజంపేట సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**





రాజంపేట కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో సాధన సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహల వ్యతిరేకం కాంపెయిన్ లో భాగంగా అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొప్పుల రవి మాట్లాడుతూ., బాల్య వివాహాలు చేయడం చట్టప్రకారం నేరమని, అలాగే ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలుస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కీ గాని లేదా పోలీస్ 100 కీ గాని, లేదా బి. బి. ఏ టోల్ ఫ్రీ నెంబర్ 18001027222 నెంబర్ కీ గాని డయల్ చేసి ఇన్ఫోర్మ్ చెయ్యాలని సూచించడం జరిగింది. అనంతరం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అయినా శ్రీ వాణి మాట్లాడుతూ., పిల్లలు జీవితం లో మీకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించాకే పెళ్లి చేసుకుంటే మీ జీవితాలు బాగుంటాయని పేర్కొనడం జరిగింది. అలాగే కానిస్టేబుల్ సంజీవ్ మాట్లాడుతూ., పిల్లలు బయటి వ్యక్తులతో ప్రేమ లాంటి అఫెక్షన్స్ కీ దూరంగా ఉంటు బాగా చదువుకున్నట్లు అయితే మీ తల్లిదండ్రులు గర్వపడే పరిస్థితి ఉంటుంది అని తెలుపడం జరిగింది. అనంతరం బాల్యవివాహల వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి,కానిస్టేబుల్ సంజీవ్, అనిల్ మరియు సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి, పాఠశాల సిబ్బంది, ఐ.సి. డి. ఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కుక్క కాటుకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



రేబిస్ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ రెబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., రేబిస్ ప్రాణాంతక వ్యాధి అని, కుక్క కాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కుక్క కరచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలనీ, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అన్నారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు, యువతకు, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మండల నూతన ఓటర్ల జాబితా విడుదల చేసిన ఎంపీడీవో

**బిక్కనూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన నూతన ఓటర్ల లిస్టు జాబితాను శనివారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను స్వీకరించడం జరిగిందని, అనంతరం వచ్చినా ఫిర్యాదులను పరిష్కరించి నూతన ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు, నూతన ఓటర్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉంచడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నిర్వహణ.

**బీర్కూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ., యువత అందరు కూడా భగత్ సింగ్ మార్గంలో దేశం కోసం యువత ముందుకు రావాలని, ఆయన నడిచిన దారిలోనే నడిచి ఎందరికో ఆదర్శంగా ఉండాలని ప్రతి ఒక్కరు ధర్మం కోసం పనిచేయాలని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలని వారు ఆక్షేపించారు. నివాళులర్పించిన వారిలో మేకల రాజు, శశికాంత్, అనిల్ కుమార్, బసవరాజ్, కిరణ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

